ఉత్తమ సేవలకు ప్రశంస

జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులకు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా శుక్రవారం ప్రశంసా పత్రాలు అందించారు. ఈ క్రమంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో ముువ్వన్నెల జెండాను ఎగురవేసిన అనంతరం అధికారులకు ప్రశంసా పత్రాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, అదనపు కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు – జగిత్యాల, జనవరి 26 (నమస్తే తెలంగాణ)

కలెక్టరేట్‌లో అంబరాన్నంటిన సంబురాలు

పాల్గొన్న విప్, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్‌పర్సన్, ఎస్పీ, అధికారులు

వేడుకలకు హాజరైన విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత ఆకట్టుకున్న స్టాల్స్

జగిత్యాల (నమస్తే తెలంగాణ)/కలెక్టరేట్, జనవరి 26: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో భారత 75వ గణతంత్ర దినోత్సవాన్ని అధికార యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జిల్లా అభివృద్ధిపై ప్రసంగించారు. అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్, కలెక్టర్, ఎస్పీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

రిపబ్లిక్ డే సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉట్టిపడేలా స్టాళ్లను రూపొందించారు. మహిళా, పిల్లల వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతులు, మైనార్టీ సంక్షేమ శాఖ, మిషన్ భగీరథ, డీఆర్‌డీఏ, షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం, వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, ఉద్యాన పట్టుపరిశ్రమ, ఖాదీ, మెప్మా, పశుసంవర్ధక శాఖ, నీటిపారుదల, వైద్య శాఖలు స్టాళ్లను ప్రదర్శించారు. పతాకావిష్కరణ, గౌరవ వందన స్వీకారం, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేసిన అనంతరం కలెక్టర్, విప్, ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్, ఎస్పీ, అడిషనల్ కలెక్టర్లు, అధికారులతో కలిసి స్టాళ్లను పరిశీలించారు. మహిళా సంఘాలకు ఆస్తులు పంపిణీ చేశారు.

'ఈ పెద్ద సారు మా కొద్దు'

మేడిపల్లి, జనవరి 26: ఈ పెద్ద సారు మాకొద్దని విద్యార్థులు కోరుతున్నారు. వివరాలిలా ఉన్నాయి. భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ నాలుగు నెలల క్రితం బదిలీపై ఇక్కడకు వచ్చి బాధ్యతలు స్వీకరించారు. సమయపాలన పాటించకుండా స్కూల్‌కు రావడంతోపాటు సహా ఉపాధ్యాయులతో సమన్వయ లోపం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో వారు హెచ్ఎం తీరుపై గ్రామ ప్రజాప్రతినిధులకు తెలియజేయగా శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీ హైస్కూల్‌లో జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ తీరుపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ మాకొద్దని సంతకాల సేకరణ చేశారు. హెచ్ఎం తీరుపై తాము కలెక్టర్, ఎంఈవోకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చెక్కపెల్లి అరుణ, ఎంపీటీసీ పల్లి అర్జున్, ఉప సర్పంచ్ బసవరాజుల రాజు, నాయకులు చెక్కపెల్లి రఘు తదితరులు ఉన్నారు.

హైమాస్ట్ లైట్ ప్రారంభం

కథలాపూర్, జనవరి 26: భూషణరావుపేటలో రూ.లక్ష నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కూన సులోచన, ఉప సర్పంచ్ పల్లె సరిత, కార్యదర్శి గపూర్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

స్కూల్‌కు కంప్యూటర్ వితరణ

మెట్‌పల్లి రూరల్, జనవరి 26: జగ్గసాగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన 2003–4వ టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ. 20 వేల విలువైన కంప్యూటర్‌ను శుక్రవారం వితరణ చేశారు. పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

మురిసిన ముువ్వన్నెల జెండా

- జగిత్యాల, కోరుట్లలో జెండాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు ఎం సంజయ్, సంజయ్ కల్వకుంట్ల
- బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో జిల్లా అధ్యక్షుడు..

క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జడ్పీ కార్యాలయంలో జాతీయ గీతాలాపన చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, జడ్పీటీసీలు

జెండాకు వందనం చేస్తున్న విద్యాసాగర్‌రావు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 26: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తలసరి ఆదాయంలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రభాగాన నిలిపారన్నారు. సాగు నీటి ప్రాజక్టులతో సాగు భూమి పెరిగి వరిపంటలో రాష్ట్రం నేడు దేశంలో రెండో స్థాయికి చేరిందన్నారు.

పార్టీ జిల్లా కార్యాలయంలో..

జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శుక్రవారం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ గోలి శ్రీనివాస్, పార్టీ పట్టణాధ్యక్షుడు సతీశ్, కౌన్సిలర్ ఒద్ది లత, జడ్పీటీసీలు రాజేందర్‌రావు, జాదవ్ ఆశ్విని, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి, కోరుట్లలో ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి, కోరుట్ల, జనవరి 26: మెట్‌పల్లి పట్టణంలో ప్రభుత్వ దవాఖాన, వందేమాతరం యూత్ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కోరుట్ల పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

జడ్పీ కార్యాలయంలో చైర్‌పర్సన్

జగిత్యాల, జనవరి 26: జిల్లా పరిషత్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, జడ్పీ సీఈవో రఘువరణ్, జడ్పీటీసీలు అశ్విని, రాజేందర్ రావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సుభాన్, పీఆర్ ఈఈ రెహమాన్, డీఈ మిలింద్, జడ్పీ, పంచాయతీరాజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

ఊరూరా ఎగిరిన జెండా

జిల్లాలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి జాతికి వందనం సమర్పించారు.

- ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు

జెండా వందనం చేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, అదనపు కలెక్టర్ బీఎస్ లత

ధర్మపురి: పట్టణంలో ఎన్ఎస్ఎస్ స్కౌట్ విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్

రాయికల్ : విభిన్న వేషధారణలో విద్దం హైస్కూల్ చిన్నారులు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 26: కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తన క్యాంపు కార్యాలయంలో, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఎస్పీ క్యాంపు కార్యాలయంలో, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా అడిషనల్ కలెక్టర్లు బీఎస్ లత, టీఎస్ దివాకర తమ క్యాంపు కార్యాలయాల్లో, జగిత్యాల డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంకటస్వామి, టౌన్ ఠాణాలో సీఐ నటేశ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

జగిత్యాల టౌన్, జనవరి 26: టీఎన్‌జీవో సంఘ భవనంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. పద్మనాయక కల్యాణ మండపంలో వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, రెడ్డి, పద్మశాలీ, విశ్వబ్రాహ్మణ, వంజరి, మున్నూరు కాపు, కురుమ, మేదరి, చాకలి, కటిక, ఆర్యవైశ్య, బ్రాహ్మణ సంక్షేమ సంఘం భవనాల్లో అధ్యక్షులు జెండాను ఆవిష్కరించారు.

మెట్‌పల్లి, జనవరి 26: పట్టణంలోని సబ్‌కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్, సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో మధు, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శేఖర్, బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట పట్టణ అధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ రాణవేని సుజాత, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ లక్ష్మీనారాయణ, అటవీ రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్‌వో షౌకత్ అలీ, ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్ఠాన్ కార్యాలయంలో చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఆర్టీసీ డిపోలో డీఎం వేదవతి, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్ డా. చంద్రశేఖర్, వెంకటేశ్వర్‌రావు జాతీయ పతాకాలను ఎగురవేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సాజీద్ అహ్మద్, వైద్యులు అమరేశ్వర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఎస్ఐలు చిరంజీవి, కిరణ్‌కుమార్, ఉమాసాగర్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ధర్మపురి, జనవరి 26: మున్సిపల్ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రమేశ్, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణచైతన్య, సహకార సంఘ కార్యాలయంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, జైన సహకార సంఘంలో సొళ్ల నరేశ్, తిమ్మాపూర్ సహకార సంఘం లో సాయిని సత్యనారాయణ, పోలీస్ స్టేషన్‌లో సీఐ రాంనర్సింహారెడ్డి, ప్రభుత్వ దవాఖానలో మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, వెటర్నరీ దవాఖానలో పశువైద్యాధికారి డాక్టర్ రాజేందర్‌రెడ్డి కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జడ్పీటీసీ బత్తిని అరుణ, ఏఎంసీ చైర్మన్ రాజేశ్‌కుమార్, ఆర్బీఎస్ మండల కన్వీనర్ సొళ్ల భీమయ్య, కౌన్సిలర్లు, తదితరులున్నారు.

కోరుట్ల, జనవరి 26: ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, ఎంఐఎం, సీపీఐ, ప్రెస్ క్లబ్ కార్యాలయాల్లో నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, జనవరి 26: మండల పరిషత్, ఆయా ప్రభుత్వ కార్యాలయాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమాల్లో రూరల్ ఎంపీపీ పాలెపు రాజేంద్రప్రసాద్, సహకార సంఘ అధ్యక్షుడు పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శీలం సురేందర్ పాల్గొన్నారు.

సారంగాపూర్, జనవరి 26: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీలు కోల జమున–శ్రీనివాస్, మస ర్తి రమేశ్, జడ్పీటీసీలు మేడిపల్లి మనోహర్ రెడ్డి, పాత పద్మ–రమేశ్, మండల ఉపాధ్యక్షులు సొల్లు సురేందర్, బల్మూరి లక్ష్మణ్ రావు, సింగిల్ విండో చైర్మన్లు ముప్పాల రాంచందర్ రావు, ఏలేటి నర్సింహారెడ్డి, గురునాథం మల్లారెడ్డి, పొలుసాని నవీన్ రావు, ఎంపీడీవో రాజేందర్, తహసీల్దార్లు రమేశ్, నరేశ్, వైద్యాధికారి రాణి, వెటర్నరీ వైద్యాధికారి బీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కొడిమ్యాల, జనవరి 26: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పద్మజా రాణి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికాంత్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో పర్లపల్లి జ్యోతి, సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం రాజేశ్, ఠాణాలో హెడ్‌కానిస్టేబుల్ రాజయ్య, పీహెచ్‌సీలో వైద్యురాలు పరమేశ్వరి, పశువైద్యశాలలో పశువైద్యాధికారి ప్రసాద్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సంజీవయ్య, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ లావణ్య, కస్తూర్బా పాఠశాలలో ప్రత్యేకాధికారి లింగవ్వ, సింగిల్ విండో కార్యాలయాల్లో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగారావు, బండ రవీందర్‌రెడ్డి, పాలు రాజేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు పులి వెంకటేశంగౌడ్, చిలువేరి నారాయణగౌడ్, రేకులపల్లి రవీందర్‌రెడ్డి జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, ఎంపీటీసీలు తదితరులున్నారు.

మల్యాల, జనవరి 26: మండల పరిషత్ కార్యాయలంలో ఎంపీపీ మిట్టపల్లి విమల సమక్షంలో ఎంపీడీవో వెంకటేశం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మునీందర్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కొరండ్ల నరేందర్‌రెడ్డి, సహకార సంఘాల్లో చైర్మన్లు రాంలింగారెడ్డి, సాగర్‌రావు, మధుసూదన్‌రావు, మల్యా ల పోలీస్‌స్టేషన్‌లో సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐ అశోక్, కుమారస్వామి, కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో పాలకమండలి చైర్మన్ తిరుక్కోవెల మారుతీస్వామి సమక్షంలో ఈవో టంకశాల వెంకటేశం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణ జెండాలను ఆవిష్కరిచారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, జనవరి 26: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఉమాసాగర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో దీపిక, గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, యువజన సంఘాల సభ్యులు జెండాను ఎగురవేశారు. బర్దిపూర్‌లో సర్పంచ్ సంగం సాగర్ తన నెల వేతనం రూ.6500ను ప్రభుత్వ పాఠశాలకు విరాళంగా అందజేశారు.

కోరుట్ల రూరల్, జనవరి 26 : మండలంలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి జెండా వందనం చేసి మిఠాయిలు పంచుకున్నారు.

మెట్‌పల్లి రూరల్, జనవరి 26: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే గ్రామాల్లో సర్పంచులు, మెట్లచిట్టాపూర్, మెట్‌పల్లి సహకార సంఘ కేంద్రాల్లో అధ్యక్షులు కేసిరెడ్డి నవీన్‌రెడ్డి, తీగల లింగారెడ్డి జెండాలు ఎగురవేశారు. వెల్లుల్ల కేటీఆర్ నగర్‌లో ఎంపీపీ సాయిరెడ్డి పతాకావిష్కరణ చేశారు.

రాయికల్, జనవరి 26: పట్టణంతో పాటు అన్ని గ్రా మాల్లో గణతంత్ర దినోత్సవాన్ని అధికారులు ఘనంగా జరిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, గ్రా మ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జెండా ను ఆవిష్కరించారు.

గొల్లపల్లి, జనవరి 26: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆరిఫొద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శంకరయ్య, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నిషాంత్ రెడ్డి, మార్కెట్ యార్డులో చైర్మన్ హన్మాండ్లు, పశువైద్యశాలలో డాక్టర్ రవీందర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నరేశ్, ఎంపీవో కార్యాలయంలో ఎంఈవో జమునాదేవి, సహకార సంఘంలో వైస్ చైర్మన్ తిరుపతి, పెగడపల్లి, జనవరి 26: ఎంపీడీవో పుల్లయ్య, తహసీల్దార్ ఫారూఖ్, ఎస్ఐ సతీశ్, ఏఎంసీ చైర్‌పర్సన్ నిర్మల–మల్లారెడ్డి, నంచర్ల, నందగిరి విండో చైర్మన్లు వేణుగోపాల్, భాస్కర్‌రెడ్డి, పెగడపల్లి విండో వైస్ చైర్మన్ రాజశేఖర్‌రావు, విద్యుత్ ఏఈలు శ్రీనివాస్, మధు, మండల వైద్యాధికారులు నరేశ్, సంతోష్, సెర్ప్ ఏపీఎం సమత, లైబ్రేరియన్ మోహన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ మేర్గు శ్రీనివాస్ వారివారి కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళి శోభ–సురేందర్‌రెడ్డి, జడ్పీటిసి కాసుగంటి రాజేందర్‌రావు, ఎంపీవో మహేందర్, డీటీ విష్ణువర్ధన్, సూపరింటెండెంట్ చక్రధర్, వైస్ ఎంపీపీ గంగాధర్, కో–ఆప్షన్ సభ్యుడు రహీం పాల్గొన్నారు.

కథలాపూర్, జనవరి 26: భూషణరావుపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ జవ్వాజి రేవతి, ఎంపీడీఓ జనార్దన్, తహసీల్దార్ ముంతాజీబొద్దీన్, ఎస్ఐ కిరణ్‌కుమార్, ఏఎంసీ చైర్‌పర్సన్ గుండారపు సౌజన్య పాల్గొన్నారు.

మల్లాపూర్, జనవరి 26: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వీర్‌సింగ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజశ్రీనివాస్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నవీన్‌కుమార్, సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం దేవరాజ్, ప్రభుత్వ దవాఖానలో మండల వైద్యాధికారిణి వాహిని, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ముత్యాల రమేశ్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణారావు, బీజేపీ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కాటిపల్లి సరోజన, జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు

మేడిపల్లి, జనవరి 26: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్లు వసంత, రవికిరణ్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్యామ్‌రాజ్, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌కో ఏఈలు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో త్రివేదిక జాతీయజెండాను ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వెల్గటూర్, జనవరి 26: స్తంభంపల్లి బీసీ గురుకుల పాఠశాలలో వెయ్యి మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ తీశారు. మోడల్ స్కూల్‌లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మండల కేంద్రంలోని చైతన్య స్కూల్ విద్యార్థులు అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకర్షించాయి. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆకుల సంజీవరావు, మండల విద్యాధికారి కార్యాలయం వద్ద ఎంఈవో బత్తుల భూమయ్య, వెన్నెల సమాఖ్య కేంద్రం వద్ద ఏపీఎం చంద్రకళ, ఎస్‌బీఐ వద్ద మేనేజర్ నవీన్ కుమార్, బీఆర్ఎస్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు చల్లూరి రాంచందర్‌గౌడ్, మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ కట్ల శ్రీనివాస్, గ్రామాల్లో సర్పంచులు జెండావిష్కరణ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న గూడ మహేందర్, ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న తిరుపతికి కలెక్టర్ యాస్మిన్ బాషా అవార్డులు అందజేశారు.

కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోదరి మృతి

మధురమ్మ(ఫైల్)

మారుతీనగర్, జనవరి 26: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మెట్‌పల్లి ఖాదీ చైర్మన్, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోదరి మధురమ్మ (76) శుక్రవారం మృతి చెందింది. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె భర్త మిర్యాల లక్ష్మీకాంతరావు మెట్‌పల్లి ఖాదీ వైస్ చైర్మన్‌గా గతంలో పని చేశారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఖాదీ కార్యకర్తలు ఆమె మృతిపై ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, ఆమె పార్థివదేహానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

పట్టుకున్నారు.. వదిలేశారు!

మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి.. ఆ తర్వాత వెనువెంటనే విడిచిపెట్టిన బ్లూకోల్ట్స్ సిబ్బంది

మల్యాల, జనవరి 26: గణతంత్ర దినోత్సవం నాడు మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని బ్లూకోల్ట్స్ పోలీసులు పట్టుకున్నారు. ఆపై కొద్దిసేపటికే వదిలివేశారు. మల్యాలలో జరిగిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. వివరాలు.. మల్యాలలోని ఓ వైన్‌షాపు నుంచి ఓ వ్యక్తి గురువారం రాత్రి మద్యాన్ని తీసుకొని పర్మిట్‌రూంలో నిల్వ చేశాడు. శుక్రవారం వైన్‌షాపు బంద్ ఉండడంతో పర్మిట్ రూంలోనే కొండగట్టుకు భారీగా తరలివచ్చిన భక్తులకు విక్రయిస్తున్నాడు. విషయం తెలుసుకున్న బ్లూకోల్ట్స్ పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కొద్దిసేపటి తర్వాత వదిలివేశారు. మద్యం విక్రేతతో బేరసారాలు ఆడి విడిచిపెట్టినట్లు తెలిసింది. ఈ విషయమై ఎస్ఐ అశోక్ స్పందన కోరగా వెం